ప్రశాంతంగా నీటి సంఘం ఎన్నికలు

విశాలాంధ్ర-చీడికాడ: మండలంలోని కోణం రిజర్వాయర్ పరిధిలో నీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతంగా శనివారం జరిగాయి మండలంలోని వరాహాపురం అప్పలరాజుపురం తురువోలు చీడికాడ హైస్కూలలో దిబ్బపాలెం యుపి స్కూల్లో హై లెవెల్ ఛానల్ లక్ష్మీపురం ఛానల్ 2 మంగళాపురం మర్లగుమ్మి కాముగడ్డ లోవగెడ్డ ఛానల్‌కు ఈఎన్నికలు జరిగాయి అలాగే వరహాపురం హైస్కూల్లో లక్ష్మీపురం ఛానల్ 2కు నీటిసంఘం ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఈ సంఘంలో 12 మంది డైరెక్టర్లు ఏకగ్రీవం కావడంతో ఎన్నికల అధికారులు అధ్యక్ష ఉపాధ్యాక్ష ఎన్నికలు నిర్వహించారు సంఘం అధ్యక్షునిగా తునివలస గ్రామానికి చెందిన కొట్యాడ చిన్నంనాయుడు ఉపాధ్యక్షుడుగా దొడ్డి వెంకటరమణ లను సంఘం డైరెక్టర్లు ఎన్నుకున్నారు దిబ్బపాలెం మర్లగుమ్మి ఛానల్ కు అధ్యక్షనుగా దారపు మండీలు ఉపాధ్యక్షుడిగా మైచర్ల ముసలినాయుడు వీరభద్రపేట అడ్డాలోవగడ్డకు అధ్యక్షునిగా సబ్బవరపు గంగునాయుడు ఉపాధ్యక్షుడిగా బండారు నరసింహామూర్తి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో టీడిపి నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

పెదపూడి పెద్ద చెరువు సాగునీటి సంఘం ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన విశాలాంధ్ర రిపోర్టర్ తాతారావు

విశాలాంధ్ర-బుచ్చయ్యపేట: రాష్ట్ర వ్యాప్తంగా శనివారం జరిగిన నియోజకవర్గస్థాయి సాగునీటి సంఘ ప్రాదేశిక అధ్యక్ష ఉపాధ్యక్ష డైరెక్టర్ ఎన్నికలలో భాగంగా మండలంలోని పెదపూడి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న కరక మరియు ఉప్పరగూడెం, చెన్నయ్యపాలెం గ్రామాల పరిధిలో సుమారు 135 ఎకరాల అయకట్టు దారుల సాగునీటి సంఘ ఎన్నికలలో కూటమి బలపరిచిన అభ్యర్థి జనసేన పార్టీ నాయకులు ప్రముఖ పత్రిక విలేకరి ఉండా తాతారావు యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి అల్లు శ్వేత ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా ఉపాధ్యక్షులుగా కనక గ్రామానికి చెందిన దమ్ము చిన్నబాబు డైరెక్టర్లుగా ఉప్పిలి సత్తి అప్పారావు గుర్రం చినకృష్ణ యెన్నంశెట్టి నాగరాజులను డైరెక్టర్లుగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ధృవీకరణ పత్రాలు అందజేశారు అనంతరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గోకివాడి కోటేశ్వరరావు ఎన్నికైన అభ్యర్థులను అభినందించారు కార్యక్రమంలో గ్రామ జనసేన పార్టీ నాయకులు గోకివాడ మహేష్ దుర్గవరపు రవికుమార్ కరక గ్రామ సర్పంచ్ ఎన్నంశెట్టి రామారావు కూటమి నాయకులు ఎన్నంశెట్టి శ్రీనివాసరావు నమ్మి సత్యనారాయణ కురందాసు అప్పారావు పలువు రైతులు నాయకులు పాల్గొన్నారు.

మూలపేటలో 120 మంది పేదలకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-మునగపాక: మండలంలో మూలపేట గ్రామంలో మొల్లేటి శంకర్ గణేష్ జ్ఞాపకార్థం వారి తల్లిదండ్రులు మొల్లేటి పరమేశ్వరరావు,మాణిక్యం దంపతుల సహకారంతో సుమారు 120 మంది పేదలకు ఉచితంగా దుప్పట్లు పంపిణీ చేశారు.మూలపేట మెయిన్ రోడ్డు నుంచి గంగాలమ్మ గుడి వరకు వెళ్లే దారిలో సుమారు 15 వీధిలైట్లు,అనకాపల్లి నుంచి మూలపేట వచ్చు మార్గంలో గంగాలమ్మ అమ్మవారి ఆర్చిని సుమారు ఎనిమిది లక్షల రూపాయలతో శంకర్ జ్ఞాపకార్థం నిర్మించారు.అలాగే గ్రామంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న మొల్లేటి రాజేశ్వరరావు కుమారులు పరమేశ్వరావు,గోవిందరావు,సంతోష్ కుమార్ కుటుంబ సభ్యులను గ్రామ సర్పంచ్ భీశెట్టి గంగఅప్పలనాయుడు, గ్రామ ఉపసర్పంచ్ మొల్లేటి దేవి చంద్ర,గ్రామ ప్రజలు అభినందించారు.

గొర్లపాలెంలో 400 మీటర్ల బెల్లం పులుపు ధ్వంసం చేసిన చోడవరం ఎక్సైజ్ శాఖ సిబ్బంది

విశాలాంధ్ర-బుచ్చయ్యపేట: మండలంలోని గొర్లిపాలెం గ్రామానికి రెండు కిలోమీటర్ల దూరంలో సరుగుడు తోటలలో నాటు సారాయి తయారు చేస్తున్నారన్న సమాచారం మేరకు చోడవరం ఎక్సైజ్ శాఖ సిబ్బంది గాలించక సారాను తయారు చేస్తున్న వ్యక్తులు తప్పించుకొని పారిపోవడంతో సంఘటనా చుట్టుపక్కలు గాలించగా రెండు డ్రమ్ముల్లో 400 లీటర్లు పులిసిన బెల్లపు ఉటను గుర్తించి ధ్వంసం చేయడమైనది. ఈ బట్టిని నిర్వహిస్తున్నటువంటి వారు గొర్లిపాలెం గ్రామానికి చెందిన వారిగా ప్రాథమికంగా గుర్తించడమైనది వీటిపై పూర్తి విచారణ జరిపి ఇంకా ఎంతమంది ఇందులో ఉన్నారు అనే విషయం దర్యాప్తు చేసి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీఐ కె. వి పాపు నాయుడు ఎస్సై ఎమ్ శేఖరం , ఎమ్ అప్పారావు హెడ్ కానిస్టేబుల్, డి గానేశ్వరరావు హెడ్ కానిస్టేబుల్ ఆర్ రాంబాబు కానిస్టేబుల్ పాల్గొన్నారు.

ప్రశాంతంగా సాగునీటి చానల్స్ ఎన్నికలు

కూటమి అభ్యర్థులే గెలుపు

విశాలాంధ్ర-యస్. రాయవరం : మండలంలోని సాగునీటి చానల్స్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. శనివారం వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల వద్ద ఎన్నికల అధికారులు సాగునీటి చానల్స్ కార్యవర్గాలను నామినేషన్లు స్వీకరించారు 19 చానల్స్ ఉండగా 18 చానల్స్ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. అందులో టిడిపి 16 జనసేన - 1,బిజెపి - 1చొప్పున చైర్మన్లు ఎన్నికయ్యారు. మిగతా ఛానల్ అయినా వమ్మవరం కామరాజు ఛానల్ కు నామినేషన్ రాకపోవడంతో వాయిదా వేశారు.

చైర్మన్లు అభినందించిన మండల టిడిపి

సాగునీటి ఎన్నికల్లో గెలిచిన చైర్మన్లు మండల టిడిపి అధ్యక్షుడు అమలకంటి అబద్ధం అభినందించారు. ఎస్ రాయవరం లో మండల పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో మండలంలో గల కొత్త చైర్మన్లు సత్కరించి సాగునీటి ఛానల్ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ఎన్. వెంకటరాజు, గుర్రం రామకృష్ణ, తుమ్మపాల నాగేశ్వరరావు, పల్లెల బుజ్జి, కోన అప్పలరాజు, ఆశ, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు పప్పల శివ, బిజెపి సీనియర్ నాయకులు పోతు గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

బురద తో వాహనదారులు ఇబ్బందులు

విశాలాంధ్ర-యస్.రాయవరం: మండలంలో పెదగుమ్ములూరు గ్రామ పంచాయతీ పరిధిలో నీలాద్రిపురం వద్ద రోడ్డుపై బురద వేయడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. కోటవరట్ల మండలం గొట్టివాడ నుండి నక్కపల్లి వైపు వెళ్తున్న పైప్ లైన్ నీలాద్రిపురం వద్ద రంధ్రం పడడంతో మరమ్మతులు నిమిత్తము కాంట్రాక్టర్ మట్టిని బయటకు తీయడం జరిగింది. ఆ మట్టి నీరు కలిసి ఉండడంతో రోడ్డుపైన వేయడం వల్ల బురద రోడ్డు అంతా పాకిరింది. దీంతో వాహనదారులు ఆ బురదలోని వెళ్లేటప్పుడు ఇబ్బందులు పడ్డ దృశ్యాలు కనిపించాయి .సరేనా ప్రణాళిక లేకుండా రోడ్డుపై వేయడం వల్ల ఇబ్బందులు పడుతున్నామని వాహనదారులు వాపోతున్నారు.

సాగునీటి సంఘాల ఎన్నికలను బహిష్కరించిన వైసీపీ

- ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా సాగునీటి సంఘాల ఎన్నికలు ..
- సాగునీటి సంఘాల ఎన్నికలపై టెలి కాన్ఫరెన్స్ ప్రభుత్వం మాజీ విప్ ధర్మశ్రీ

విశాలాంధ్ర-చోడవరం: సాగునీటి సంఘాలకు జరుగుతున్న ఎన్నికలను అప్రజాస్వామికంగా నిర్వహిస్తున్న కూటమి ప్రభుత్వ వైఖరికి నిరసనగా, ఈ ఎన్నికలు బహిష్కరిస్తున్నట్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. పార్టీ అధినేత వైయస్ జగన్ ఆదేశాల మేరకు ఎన్నికలు బహిష్కరించినట్టు మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ మాజీ కరణం ధర్మశ్రీ చెప్పారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో ప్రభుత్వ తీరు దారుణంగా ఉందన్నారు.సాగునీటి సంఘాల ఎన్నికల్లో ఆయా జిల్లాల్లో ప్రభుత్వ సూచనలతో అధికార యంత్రాంగం వ్యవహరించిన తీరును టెలి కాన్ఫరెన్స్‌లో సమీక్షించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లాల నేతల నుంచి వచ్చిన స్పందన, వారి అభిప్రాయాలను పార్టీ అధినేత దృష్టికి తీసుకెళ్లారన్నారు.అన్ని అంశాలను పరిగణలోకి తీసుకున్న పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్, ఈ సాగునీటి సంఘాల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న అత్యంత దారుణ వైఖరికి నిరసనగా,ఎన్నికలు బహిష్కరించాలని నిర్ణయించారన్నారు. కాన్ఫరెన్స్‌లో నేతలు ఏం చెప్పారంటే..:సాగునీటి సంఘాల ఎన్నికల్లో వైయస్సార్‌సీపీ పోటీ చేస్తున్న చోట్ల రెవెన్యూ, పోలీస్ యంత్రాంగాన్ని ప్రయోగించి, కూటమి ప్రభుత్వం దారుణంగా అధికార దుర్వినియోగంకు పాల్పడుతోందనీ,ఎన్నికల నిబంధనల ప్రకారం సాగునీటి సంఘాలకు ఎన్నికలు జరగాల్సి ఉందనీ,అలాగే అడిగిన చోట్ల సీక్రెట్ బ్యాలెట్ ప్రకారం ఎన్నికలు జరపాల్సి ఉంటుందన్నారు.ఆ బాధ్యత ప్రభుత్వ యంత్రాగానిదే. కానీ దానికి పూర్తి భిన్నంగా కూటమి ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారుల ఏకపక్షంగా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరి స్తున్నారన్నారు.ఈ ఎన్నికల్లో పాల్గొనాలని నిర్ణయించిన వైయస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలపై దౌర్జన్యాలకు దిగుతున్నారనీ, పోలీసులను ప్రయోగించి తప్పుడు కేసులు పెడతామని బెదిరిస్తున్నారన్నారు. జిల్లాల్లో రెవెన్యూ అధికారులు ఎన్‌ఓసీలు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారనీ, దాన్ని ప్రశ్నించిన పార్టీ నాయకులను,ప్రజా ప్రతినిధులను హౌస్ అరెస్ట్‌లు చేయడం వంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు.కూటమి పార్టీలకు చెందిన వారు, తమకు గెలిచే అవకాశం లేకపోయినా,దౌర్జన్యంతో అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఎలాగైనా సరే గెలవాలనే ఉద్దేశంతో రౌడీయిజానికి కూడా దిగుతున్నారన్నారు. వాటిని వెలుగులోకి తీసుకు వచ్చేందుకు ప్రయత్నించిన మీడియాపైనా దాడులకు దిగడం ద్వారా కూటమి ప్రభుత్వం అప్రజాస్వామిక విధానాలకు తెగబడుతోందన్నారు. అందుకే ఎన్నికల్లో పోటీ చేయొద్దని, కూటమి ప్రభుత్వ దాష్టికానికి నిరసగా ఈ ఎన్నికలకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దూరంగా ఉండాలని నేతలు అభిప్రాయపడ్డారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ నేతల నుంచి వచ్చిన స్పందనను పార్టీ అధినేత వైయస్ జగన్‌కు నివేదించిన నేపథ్యంలో సాగునీటి ఎన్నికలను బహిష్కరించడం ద్వారా కూటమి ప్రభుత్వ అప్రజాస్వామిక, నిరంకుశ విధానాలను ప్రజల్లో ఎండగట్టాలని పార్టీ అధినేత వైయస్ జగన్ నిర్ణయించినట్లు ధర్మ శ్రీ తెలిపారు.

గోవాడ సుగర్స్ కు ఉత్తమ అవార్డులు

రికవరీ సాధించినందుకు ఎం.డికు, చెరకు సాగు ప్రోత్సహించినందుకు ఫీల్డ్‌మేన్ లకు అవార్డులు...

విశాలాంధ్ర-చోడవరం: గోవాడ లో చెరుకు రికవరీ సాధించినందుకు ఎం.డి. వి. సన్యాసినాయుడుకు కిసాన్ మేళాలో ఘనంగా సత్కరించారు. చెరకు సాగు ప్రోత్సహించినందకు గాను అనకాపల్లి వ్యవసాయ పరిశోధన కేంద్రం వద్ద నిర్వహించిన కిసాన్ మేళాలో ఫ్యాక్టరీ ఫీల్డ్ మేన్ కె.వి.రామారావుకు బెస్ట్ ఎక్స్టెన్షన్ వర్కర్ అవార్డును అందజేశారు. కిసాన్ మేళాలో ప్రతీ ఏడాది అందజేసే కీ.శే. సి.వి. నరసింహారాజు మెమోరియల్ అవార్డును షుగర్ ఫ్యాక్టరీలో పనిచేయుచున్న ఫీల్డ్ మాన్ రామారావుకు బెస్ట్ ఎక్స్టెన్షన్ వర్కర్ గా అందజేశారు. ఈ అవార్డును అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ చేతులమీదుగా ప్రశంసాపత్రం, మెమొంటో మరియు శాలువాతో సత్కరించి అవార్డు ప్రధానము చేశారు. అలాగే ఫ్యాక్టరీ పరిధిలో అంబేరుపురానికి చెందిన రిటైర్డ్ ఫీల్డ్ మాన్ దాడి ముత్యాల నాయుడు, ఫ్యాక్టరీ కేన్ సెక్షన్ హెడ్ క్లర్క్ దొడ్డి శీను, గోవాడ కు చెందిన అర్జున్ మాస్టర్ కు ఉత్తమ రైతు అవార్డు అందజేశారు. కొత్త రకముల విత్తనమును అభివృద్ధి చేయుట, జంట చాళుల పద్ధతి మరియు దూరపు చాలుల పద్ధతి లో చెరకు సాగును చేయించుట, చెరకులో అంతర పంటలు వేయించుట, యాంత్రికరణలో భాగముగా చెరకు సాగులో పవర్ వీడర్లు ఉపయోగించుట, చెరకు రైతుల తోనూ, శాస్త్రవేత్తల తోను సత్సంబంధాలు కలిగియుండుట మొదలగు చెరకు అభివృద్ధి కొరకు చేసిన సేవలకు గాను ఈ యొక్క ప్రశిష్ఠాత్మకమైన అవార్డులు అందజేశారు అవార్డు గ్రహీతలు ఫీల్డ్ మేన్ రామారావు, రిటైర్డ్ ఫీల్డ్ మెన్ దొడ్డి ముత్యాల నాయుడు, దొడ్డి శ్రీను లను ఫ్యాక్టరీ ఎండి, సిబ్బంది, పలువురు చెరకు రైతులు అభినందించారు.

మదర్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం

వికెపిసిపిఐఆర్ యుడిఎ మాజీ చైర్మన్ చొక్కాకుల

విశాలాంధ్ర-సబ్బవరం: మదర్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని లక్ష్మి ఎంటర్ప్రైజెస్ అధినేత, ప్రముఖ పారిశ్రామిక వేత్త, వికెపిసిపిఐఆర్ యుడిఎ మాజీ చైర్మన్ చొక్కాకుల వెంకటరావు అన్నారు. మండల కేంద్రం లోని స్థానిక మదర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వి.సత్యగంగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన నిరుపేదలకు ,వృద్ధులకు ,వికలాంగు లకు రగ్గులు, చీరలు పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అయన విచ్చేసారు. ఈ సందర్భంగా అయన మాట్లడుతూ మదర్ చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవలను అభినందించారు. మదర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పది ఏళ్లుగా మండలంలోనే కాకుండా ఉమ్మడి విశాఖ జిల్లాలో ఎన్నో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేపట్టి దేశంలోనే ఎన్నో సేవాఅవార్డులు తీసుకున్నారని అన్నారు. ట్రస్టు చైర్మన్ సత్య గంగరాజు 6 కోట్లు విలువైన సొంత భూమిని తన తల్లి ప్రేమకు అభిమానంగా ట్రస్ట్ నిర్మాణం చేసినందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. అలాగే ట్రస్ట్ నిర్మాణంలో ఉన్న స్లాబ్ కు తన వంతు సహాయం అందజేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం టైలరింగ్ లో శిక్షణ పొందిన మహిళలకు ధ్రువపత్రాలు, వృద్ధులకు పేదలకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. అనంతరం ట్రస్ట్ ప్రతినిదులు చొక్కాకుల వెంకట్రావుకు మెమోంటో ఇచ్చి గజమాలతో సత్కరించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సబ్బవరం సిఐ పిన్నింటి రమణ ,గ్రామ సర్పంచ్ దెద్దం ప్రసాదరావు, దెద్దం పద్మావతి, పల్లా సత్తిబాబు, ట్రస్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, జి రమేష్, ప్రసాద్, ట్రస్టు సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

21న కుంచావారు శ్రీ గౌరీ పరమేశ్వర్లు మహోత్సవం

కరపత్రాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే కొణతాల

విశాలాంధ్ర-అనకాపల్లి : పట్టణంలో ప్రసిద్ధి చెందిన కుంచావారు శ్రీ గౌరీ పరమేశ్వర్లుమహోత్సవం ఈనెల 21న జరగబోవు జరగనన్ను నేపద్యంలో ఉత్సవానికి సంబం దించిన కరపత్రాన్ని శనివారం జనసేన పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి, స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఎం. వీరభద్రరావు (అబ్బులు),కొమ్మోజు రామకృష్ణ , అద్దేపల్లి పోతురాజు, కుంచా ఆదిబాబు ,కుంచా వీరభద్రరావు, కుంచా చందు, కుంచా చిట్టిబాబు,కుంచాచిన్న ,కుంచా చిట్టిబాబు, కుంచా దివాకర్, కుంచా సందీప్, అద్దేపల్లి సాయి,కుంచా వారి కుటుంబ సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

పెదగుమ్ములూరు ఛానల్ అధ్యక్షుడిగా దాట్ల కృష్ణమూర్తి రాజు



విశాలాంధ్ర-యస్.రాయవరం : మండలంలో పెదగుమ్ములూరు ఛానల్ సంఘం అధ్యక్షుడిగా దాట్ల కృష్ణమూర్తి రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం జరిగిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా కృష్ణమూర్తి రాజు ఎన్నిక అవగా మిగతా సభ్యులు కూడా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారులు తెలిపారు. టిడిపి సీనియర్ నాయకులు యేజర్ల నవీన్ రాజు, గుర్రం రామకృష్ణ, కోన అప్పలరాజు ఎన్నికైన కార్యవర్గాన్ని అభినందించారు.

మొగలిపురం నేరెళ్ల చెరువు సాగు నీటి సంఘానికి రీ పోలింగ్ నిర్వహించాలి

విశాలాంధ్ర-నబ్బవరం: మండలంలోని మొగలిపురం నేరెళ్ల చెరువు సాగు నీటి సంఘానికి రీ పోలింగ్ నిర్వహించాలని నేరెళ్ల చెరువు ఆయుకట్ట రైతులు, పెందుర్తి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి నాయకులు గండి రవికుమార్ కోరారు. ఈ మేరకు ఆయన సబ్బవరం తాసిల్దార్ మరియు సాగునీటి సంఘ ఎన్నికల అధికారి కార్యాలయ సిబ్బంది కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సాగునీటి సంఘాలు ఎన్నికలు నిర్వహించడం పై తమకు గాని ఆయుకట్టు రైతులకు గాని ఎటువంటి సమాచారం లేదని ఆవేదన వ్యక్తం చేసారు. తాము ఎన్నికల అధికారిని,విఆర్ఓ ను ఈ విషయమై అడిగితే వారు ఎటువంటి సమాధానం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఈ చెరువుకు సంబంధించి సాగునీటి సంఘం ఎన్నిక జరుగుతున్నట్లు గాని ఓటర్ లిస్ట్ గాని సచివాలయంలో ప్రదర్శించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అందువలన నేరళ్లచెరువు ఆయకట్టు రైతులకు మళ్లీ సాగునీటి సంఘం ఎన్నికలు నిర్వహించి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల యువజన విభాగం అధ్యక్షుడు ఎర్ల నాయుడు, ఐడి బాబు, బోకం శ్రావణ్, వార్డ్ మెంబెర్ లు అప్పికొండ సత్యనారాయణ, గండి నాయుడు ,గండి రవికుమార్ యువ సైన్యం తదితరులు ఉన్నారు.

విద్యుత్ పొదుపుపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-అనకాపల్లి: ఆంధ్రప్రదేశ్ విద్యుత్ శాఖ ఆదేశాలు మేరకు అనకాపల్లి జిల్లా సూపరెంటింగ్ ఇంజనీర్ ఇంజనీరు ఆధ్వర్యంలో శనివారం సుంకరబట్ట జంక్షన్ నుండి పట్టణ పురవీధుల్లో రాష్ట్ర విద్యుత్ శాఖ అధికారులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఈపీడీసీఎల్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ ఐ. పృథ్వితేజ్ విచ్చేసి జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రతి ఒక్కరు విద్యుత్తును పొదుపుగా వాడుకోవాలని, ఒక యూనిట్ పొదుపు చేస్తే రెండు యూనిట్లు ఉత్పత్తి సమానమని అన్నారు.ప్రతి ఒక్కరు సోలార్ ఉపయోగించి కరెంటు పరికరాలు వాడుకోవాలని ఆయన తెలియజేశారు. కరెంటు ఆదా చేస్తే భారతరాలకు భరోసా ఇచ్చినట్టు ఉంటుందని ఆయన తెలియజేశారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 14 నుంచి 20వ తారీకు వరకు విద్యుత్ పొదుపు ఎలా చేయాలో అవగాహన సదస్సు నిర్వహిస్తామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సూపరెంటెంట్ ఇంజనీర్ జీ. ప్రసాద్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె. రాజశేఖర్, ఎగ్జిక్యూట్ ఇంజనీర్లు. సంబగి రామకృష్ణ, డిపి. రమణారెడ్డి, కె. సూర్యప్రకాశరావు, పి. శ్రీనివాసరావు, విద్యుత్ ఎంప్లాయిస్ జిల్లా అధ్యక్షులు ఏ. నూకరాజు,విద్యుత్ శాఖ ఏఈలు, విద్యుత్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నయారా పిల్లింగ్ స్టేషన్ (పెట్రోల్ బంక్) ప్రారంభం

పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు

విశాలాంధ్ర-నబ్బవరం :మండలంలోని సబ్బవరం-చోడవరం రోడ్డులో లా యూనివర్సిటీ దగ్గరలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎసంజయ్ అసోసియేట్స్ వారి నయారా ఫిల్లింగ్ స్టేషన్ (పెట్రోల్ బంక్)ను పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్బవరం ప్రాంత ప్రజలకు పెట్రోల్, డీజిల్ ఇందనం అందుబాటులో ఉండేందుకు కీ.శే గొంప వెంకట రమణ (ఎన్ఆర్ఐ) ఏర్పాటు చేసిన ఈ బంకును ప్రజలకు ఎల్లవేళలా ఇంధనము అందించేందుకు ముందంజలో ఉండాలని ఆకాంక్షించారు. అలాగే ఏపీ కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవెర్స్ ఫెడరేషన్ చైర్మన్ గండి బాబ్జి పాల్గొని పెట్రోల్ బంక్ యజమాని గొంప నాయనప్ప ను అభినందించారు. అంతకుముందు శ్రీ లక్ష్మీ ఎంటర్ప్రైజెస్ అధినేత చొక్కాకుల వెంకటరావు ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని పెట్రోల్ బంకు యజమాని గొంప నాయనప్ప ను అభినందించారు. అలాగే పెందుర్తి నియోజక వర్గ వైసీపీ నేత గండి రవికుమార్ ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం లో పాల్గొని యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమం లో శ్రీ సూర్య మెడికల్ అండ్ జనరల్ స్టోర్స్ అధినేత బాదిరెడ్డి లక్షణ, సర్పంచ్ డి.ప్రసాదరావు, జిల్లా టిడిపి తెలుగు యువత అధ్యక్షుడు పిబివిఎస్ఎన్ రాజు, ఎంపీటీసీ గొర్లి కృష్ణ చైతన్య, గండి దేముడు, దొడ్డి సూర్య ప్రకాష్ రావు ,బర్ల రమణ, కరణం రామునాయుడు, కర్రీ నరసింగరావు, వీర మహిళ బంతికోళ్ల పద్మ, టి శేఖర్, జెట్టి ప్రసాద్ ,పలువురు అభిమానులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ ముసలితల్లి అమ్మవారువార్షికోత్సవ వేడుకలు

విశాలంధ్ర-అచ్యుతాపురం: మండలం లో దుప్పుతూరు శివారు ముసలమ్మ పాలెం గ్రామంలో శనివారం శ్రీశ్రీశ్రీ ముసలితల్లి అమ్మవారు మొదటి వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో యలమంచిలి నియోజకవర్గ టీడీపి ఇంచార్జ్ , రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పగడ నాగేశ్వరరావు అమ్మవారిని దర్శించికొని పూజలు నిర్వహించారు . చుట్టు ప్రక్కల గ్రామాల నుండి అతి పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించికొని పూజలు నిర్వహించారు . మధ్యాహ్నం 12 గంటల నుంచి భారీ ఎత్తున అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు . తోడపెద్దు తాళాలు తప్పుడు గుళ్ళు ఏర్పాటు చేశారు . ఈ కార్యక్రమంలో హెరిటేజ్ డెయిరీ మేనేజర్ కూండ్రవు శేషు, దేవుడు, కొండబాబు, అర్జున, సన్నిబాబు, శీను, అర్జునరావు, నాయుడుబాబు, అర్జున్, రాజబాబు రమాదేవి, కుమారి, మణి, శ్రావణి, త్రివేణి, పెద్ద త్రివేణి, రేవతి, రేష్మ, వైష్ణవి, పావని, నిస్తాత, గణశ్రీ ధను , వెంకునాయుడు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

నిరుపేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ

విశాలాంధ్ర-సబ్బవరం: మండలంలోని ఇరువాడ పంచాయతీలో ఉన్న కృపా సహకార కేంద్రంలో గ్రేస్ ఆఫ్ గాడ్ ట్రస్ట్ చైర్మన్ పువ్వల విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో హత్తుకుని చేతులు కార్యక్రమంలో భాగంగా శనివారం ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలగా శ్రీమతి మణమ్మ, ట్రస్ట్ చైర్మన్ పువ్వల విజయ్ కుమార్ పాల్గొని 30 మంది నిరుపేదలకు, వికలాంగులకు, వృద్ధులకు, వితంతువులకు 5 కేజీ రైస్ బ్యాగ్, దుప్పటి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మణమ్మ మాట్లాడుతూ దేవుని ప్రేమను గూర్చి వివరించారు.ఇలాంటి మంచి కార్యక్రమాన్ని చేపట్టుతున్న చైర్మన్ విజయ్ కుమార్ కి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్రదర్ ఇస్సాకు, మ్యాత్యు నాయుడు, అహరోన్, దివ్య తేజ,రమ్య, స్మైలీ, ప్రేమరత్నం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్వశ్చన్ బ్యాంకులు పంపిణీ

విశాలాంధ్ర-నక్కపల్లి : నక్కపల్లి జూనియర్ కళాశాల ఈ ఏడాది ఫలితాల్లో గత ఏడాదిని అధిగమించి మొదటి స్థానంలో ఉండే విధంగా విద్యార్థులు కృషి చేయాలని కళాశాల ప్రిన్సిపల్ కే శ్రీదేవి విద్యార్థులు కోరారు. రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఇంటర్మీడియట్ విద్య వ్యవస్థలో ప్రవేశపెట్టిన "సంకల్పము" కార్యక్రమంలో భాగంగా వెనుకబడిన విద్యార్థిని విద్యార్థులకు అందజేసిన క్వశ్చన్ బ్యాంకులను ప్రిన్సిపల్ శ్రీదేవి చేతుల మీదుగా శనివారం అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు భీమసేన,అప్పారావు, కొప్పిశెట్టి హేమలత, శైలజ, పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

రెండు సాగునీటి సంఘాల ఎన్నికలు వాయిదా

విశాలాంధ్ర-కే కోటపాడు: మండలంలోని 14 సాగునీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించగా వి.సంతపాలెం నాగారా యుడు చెరువు గొండు పాలెం సీతమ్మచెరువుకు వివాదాల కారణంగా అధికారులు ఎన్నికలు నిలిపివేశారు. ఇకరైవాడ ప్రాజెక్టు పరిధిలో ఉన్న వారాడ బ్రాంచ్ కెనాల్కు బొడ్డు ఉమాదేవి మేడిచర్ల ఛానల్ కు పూడి ప్రకాష్ రావు రొంగల నాయుడుపాలెం ఛానల్ కు కొల్లి స్వామినాథం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇక మైనర్ సంఘాల్లో కే కోటపాడు పైడమ్మ చెరువుకు పైలా గంగు నాయుడు గుల్లేపల్లి దారమూడి కట్టు చెరువుకు తంగేటి ముత్యాలు కింతాడ రావి బంధచెరువుకు నక్కెళ్ళ ఈశ్వర నరసింహ సూరెడ్డి పాలెం మొండిగడ్డ చెరువుకు సూరెడ్డి లక్ష్మణమూర్తి సింగన్న దొరపాలెం కాముడు గెడ్డకు బండారు శ్రీనివాసరావు చౌడువాడ లో ఉన్న సెరీ ఛానల్, జగ్గరాజు ఛానల్, చిట్టి గడ్డ, గరుగుబిల్లి ఛానల్ కు వరుసగా శరగడం అచ్చంనాయుడు, కుమార కోట అప్పారావు, కుంచా సత్యరావు, వంటాకు నాగరాజులు చైర్మన్లుగా ఎన్నికయ్యారని జల వనరుల శాఖ డి ఈ సత్యంనాయుడు తెలిపారు.

రసాబాసా గా చెరువు సాగునీటి సంఘం ఎన్నిక

విశాలాంధ్ర-నబ్బవరం: మండలంలోని నల్లరేగుల పాలెం గ్రామానికి చెందిన విజయ రామరాజు సాగర్ చెరువు సాగునీటి సంఘం ఎన్నిక శనివారం రసాబాసాగా జరిగింది. ఈ చెరువు ఎన్నికలలో అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, నలుగురు సభ్యులను ఎన్నుకోవాల్సి ఉంది. అయితే కూటమి, వైసీపీ నేతల మధ్య ఏకగ్రీవానికి ఒప్పందం కుదరకపోవడంతో రస బసగా వాగ్వాదాలు జరిగాయి. కూటమి పార్టీ కి ముగ్గురు, వైసీపీ కి ముగ్గురు ఉండగా అధ్యక్ష పదవి తమకు కావాలని ఇరు పార్టీల మధ్య వాగ్వాదం నెలకొంది. అయితే అధ్యక్ష పదవిని కూటమి నేతలు కైవసం చేసుకోగా, ఉపాధ్యక్ష పదవిని వైసీపీ నేతలు క్రైవసం చేసుకున్నారు. ఈ ఒప్పందం కుదరడంతో ఎన్నిక ఏకగ్రీవం అయింది. అధ్యక్షులుగా కూటమికి చెందిన కాయిత రమణ, ఉపాధ్యక్షులుగా వైసీపీకి చెందిన బొట్ట సింహాద్రి లు ఎన్నికయ్యారు. సభ్యులుగా ఇరు పార్టీలకు చెందిన ఇద్దరు,ఇద్దరు చొప్పున సభ్యులు ఎన్నికయ్యారు. ఎన్నికైన వారిలో గొలగాన పెద గొల్లప్పుడు, రాజాన నాగన్న,రాపేటి రామకోటే శ్వరరావు, మద్దాల అప్పలనాయుడు సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలకు ఎన్నికల అధికారిగా పైడి మిళిత, విఆర్వో అనంత్,సర్పంచ్ లక్ష్మి, రామకోటి అప్పారావు, ఎంపిటిసి రాపేటి అరుణ, రాము, టిడిపి నేత కే. రామకృష్ణ రాజు, పలువురు అధికారులు, రైతులు పాల్గొన్నారు.

ఆలయ గోపురం పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర-మాడుగుల: మాడుగులలో సివిల్ అండ్ ఆర్టీసీ ఆటో మోటార్ యూనియన్ ఆధ్వర్యంలో శ్రీదేవి ఆలయ గోపురం పనులకు శనివారం ఆలయ అర్చకులు నున్న శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ గౌరవ అధ్యక్షులు శ్రీనాథు శ్రీనివాసరావు శంకుస్థాపన పనులు నిమిత్తం కొబ్బరికాయలు కొట్టి పనులు ప్రారంభించారు. ఈ గోపురం నిర్మాణానికి సుమారు 15 లక్షల దాకా ఖర్చవుతుందని దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విరాళాలు అందించాలని ఆలయ కార్యదర్శి అన్నం నీడి ప్రసాదరావు కోరారు. కార్యక్రమంలో ఆలయ గౌరవ అధ్యక్షులు ఎస్వి కొండలరావు, మోటార్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనకాపల్లి
పేజ : 2
ఆదివారం 15, డిసెంబర్ 2024

మాస్టర్స్ అథ్లెటిక్స్ లో పథకాలు సాధించిన సబ్ రిజిస్ట్రార్ గీతాలక్ష్మి

విశాలాంధ్ర-చోడవరం : డిసెంబర్ 14, మాస్టర్స్ అథ్లెటిక్స్ లో చోడవరం సబ్ రిజిస్ట్రార్ గీతాలక్ష్మి 40 సంవత్సరాలు మహిళ విభాగంలో పలు పథకాలు సాధించారు. ఈనెల 14, 15 తేదీల్లో కృష్ణా జిల్లా గుడివాడలో జరిగిన 44వ ఏ.పీ స్టేట్ అథ్లెటిక్స్ చాంపియన్షిప్ పోటీల్లో సబ్ రిజిస్ట్రార్ గీతాలక్ష్మి లాంగ్ జంప్ లో ప్రథమ స్థానంలోనూ, షాట్ పుట్ లో మూడో స్థానంలోనూ గెలుపొందారు. ఈ మేరకు అథ్లెటిక్స్ అసోసియేషన్ నుండి ప్రశంసా పత్రం, బహుమతులు అందుకున్నారు. పథకాలు సాధించిన రిజిస్ట్రార్ గీతాలక్ష్మిని సహోద్యోగులు, పలువురు ప్రముఖులు కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు.

విద్యుత్ చార్జీలు తగ్గించాలి: సిపిఎం

విశాలాంధ్ర-కే కోటపాడు: కే కోటపాడు మండలం ఏ కోడూరు గ్రామంలో శనివారం ఉదయం పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది, ఆంధ్ర రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సుమారు 200 కోట్లు రూపాయలు విద్యుత్ ఛార్జీలు మోపారు.అధికారంలోకి రాకముందు, విద్యుత్ చార్జీలు పెంచే ప్రసక్తి లేదని, మాట తప్పిన కూటమి ప్రభుత్వం అని, సిపిఎం పార్టీ మండల నాయకులు వనము సూర్యనారాయణ విమర్శించారు, ఎన్నికల వాగ్దానంలో భాగంగా సూపర్ 6 పథకాలు అమలు చేస్తామని, ఇప్పుడు ప్రజలపై భారాలు మోపడం దారుణంగా ఉందని, పెంచిన నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని, రైతు పెట్టుబడి సాయం కింద 20 వేల రూపాయలు ఇస్తానని, ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించలేదని, కూటమి ప్రభుత్వం ప్రచారం తప్ప పని తనం లేదని, మన రాష్ట్రాన్ని ఆదాని ఆంధ్రప్రదేశ్ గా మార్చుతున్నారని, సహజ వనరులు అన్ని ఆదానికి అప్పగించడానికికూ టమి ప్రభుత్వం కృషి చేస్తుందని, రాష్ట్రంలో ఉన్న నిరుపేదలు రైతాంగాన్ని ఈ ప్రభుత్వం పెడచవని పెడుతుందని ఆయన విమర్శించారు. కార్యక్రమంలో కె గణేష్, అప్పలనాయుడు, మల్లు నాయుడు విద్యుత్ వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా తాడి పెద్ది అచ్చు మహోత్సవం

విశాలాంధ్ర -యస్.రాయవరం: మండలంలోని పెట్టుగోళ్లపల్లి గ్రామంలో తాడిపెద్ది అచ్చు మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం ఉదయం తాడిపెద్ది అచ్చు వేసిన తర్వాత సింహాద్రి అప్పన్న కళ్యాణం నిర్వహించారు. తప్పుడు గుళ్ళు కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా భక్తులు తిలకించారు. భారీ అన్న సమారాధన ఏర్పాటు చేయడంతో భక్తులందరూ వచ్చి అన్న ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నవీన్ రాజు, గుర్రం రామకృష్ణ, అల్లు నరసింహమూర్తి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

పాయకరావుపేటలో ప్రశాంతంగా, ఏకగ్రీవంగా సాగునీటి సంఘం ఎన్నికలు

విశాలాంధ్ర-పాయకరావుపేట: మండలంలో 7 సాగు నీటి సంఘాలకు జరిగిన ఎన్నికలు చిన్నపాటి వివాదాలు మినహా ప్రశాంతంగా, ఏకగ్రీవంగా జరిగాయి. ఆవకాలువకు సంబందించి ఒక డైరక్టర్‌కు ఎన్నిక జరిగింది. ముతా కాలువకు సంబందించి ఒక డైరక్టర్ ఎన్నిక వాయిదా పడింది. మంగవరం కాలువకు సంబందించి సమయం పూర్తి అయిన తర్వాత నామినేషన్ వేసేందుకు వచ్చిన వ్యక్తి నామినేషన్ ఎన్నికల అధికారి తీసుకోకపోవడంతో చిన్నపాటి వివాదం చోటు చేసుకుంది. సీఐ జి.ఎస్.అప్పన్న కలుగ చేసుకొని పరిస్థితి చక్కదిద్దారు.

భూమికాలువ చైర్మన్‌గా గెడ్డం చలపతిరావు (చైతన్య)

చైతన్యను సన్మానిస్తున్న నాయకులు

భూమి కాలువ చైర్మన్‌గా గెడ్డం చలపతిరావు (చైతన్య) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. భూమి కాలువకు సంబందించి చైర్మన్, డైరక్టర్లు చాలా కాలం నుండి నాయకులు గెడ్డం బుజ్జి సూచించిన వారికే రైతులు ఏకగ్రీవంగా ఎన్నుకుంటున్నారు. ఈసారి గెడ్డం బుజ్జి అన్న కుమారుడు గెడ్డం చలపతిరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే వైస్ చైర్మన్‌గా పైలా నూకయ్యనాయుడు, డైరక్టర్లుగా పక్కుర్తి లోవకుమార్, తిరుమలశెట్టి శివ, తూము వెంకట సుబ్బారావు, గర్లంక కొండలరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికైన వారిని నాయకులు తోట నగేష్, గెడ్డం బుజ్జి, పెదిరెడ్డి శ్రీను, గెడ్డం కన్నబాబు, ఇసరపు తాతారావు, పడాల సోమన్నదొర, వల్లా బాబూరావు, కురందాసు శివ, కట్టా శివ, కోన సత్తిబాబు, పల్లి దుర్గారావు తదితరులు పూలదండలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.

ముతా కాలువ చైర్మన్‌గా చింంచలపు రామారావు

ముతా కాలువ చైర్మన్‌గా చింంచలపు రామారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రామారావు గత 20ఏళ్లుగా 6 పర్యాయాలు చైర్మన్‌గా ఎన్నికయ్యారు. వైస్‌చైర్మన్‌గా కాశపు రామకృష్ణ, డైరక్టర్లుగా కలిగట్ల బాబూరావు, అల్లు గోవిందు, మద్ది శ్రీనివాసరెడ్డి ఏకగ్రీవం గా ఎన్నికయ్యారు. ఇక్కడ 4వ సెగ్మెంటు ఎన్నిక వాయిదా పడింది. ఎన్నికైన వారిని నాయకులు చింంచలపు వెంకటకృష్ణ, చింంచలపు ప్రదీప్, రావాడ గోవిందరెడ్డి, పల్లెల సత్యనారాయణ, గుడిబంటి శాంతమ్మ తదితరులు పూలదండలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.

రామారావును సన్మానిస్తున్న నాయకులు

మంగవరం కాలువ చైర్మన్‌గా గూటూరు రామగోవిందరావు

రామగోవిందును సన్మానిస్తున్న నాయకులు

మంగవరం కాలువ చైర్మన్‌గా గూటూరు రామగోవిందరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నాటకీయ పరిణామాలు, చిన్నపాటి వివాదాల నడుమ రామగోవిందరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. చైర్మన్‌గా ఎన్నికైన గోవిందరావుకు కూటమి పార్టీల నాయకులు వారి వారి పార్టీ కండువాలు వేసి సన్మానించారు. అలాగే వైస్ చైర్మన్‌గా సుంకర అప్పారావు, డైరక్టర్లుగా సూరకాసుల రాంబాబు, కోనే శివ, దొడ్డిపట్ల సత్యనారాయణ, కర్రి రాంబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికైన వారిని నాయకులు గెడ్డం బుజ్జి, గూటూరు శ్రీనివాసరావు, గణసాల వెంకటేశ్వరావు, గెడ్డం చైతన్య తదితరులు శాలుగా, పూలదండలతో ఘనంగా సన్మానించారు.

ఆవ కాలువ చైర్మన్‌గా గణపర్తి చంద్ర నరసింహారావు

దొరను సన్మానిస్తున్న నాయకులు

ఆవ కాలువ చైర్మన్‌గా గణపర్తి చంద్ర నరసింహారావు (దొర) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. చంద్ర నరసింహారావు చైర్మన్‌గా ఎన్నిక కావడం ఇది రెండవసారి. వైస్ చైర్మన్‌గా ప్రగడ అప్పారావు, డైరక్టర్లుగా సఖిలేటి శ్రీను, దంతులూరి గోపినాథ్, తంపా రామసుందరం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 5వ సెగ్మెంటుకు జరిగిన ఎన్నికలో కంకిపాటి గోవిందు గెలుపొందారు. ఎన్నికైన వారందరిని టిడిపి మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు, తోట నగేష్, గొర్రెల రాజబాబు, మజ్జూరి నారాయణరావు, కలిదిండి సతీష్ రాజు, చిక్కాల శ్రీను, కంకిపాటి వెంకటేశ్వరరావు, చింతకాయల రాంబాబు, గణపర్తి రాజబాబు, జూరెడ్డి ప్రసాద్, వేములపూడి అప్పారావు తదితరులు శాలువా, పూలదండలతో ఘనంగా సన్మానించారు.

రాజవారం కాలువ చైర్మన్‌గా పిరుమాళ్ల గోవిందరావు

గోవిందరావును సన్మానిస్తున్న నాయకులు

రాజవరం కాలువ చైర్మన్‌గా పిరుమాళ్ల గోవిందరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గోవిందరావు ఏకగ్రీవంగా ఎన్నికకావడం ఇది రెండవసారి. వైస్ చైర్మన్‌గా కుండల నాగరాజు, డైరక్టర్లుగా వంకా కృష్ణ, చేదులూరి రామచంద్రరావు, పిరుమాళ్ల కృష్ణ, అడపా నాగ వెంకట సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికైన వారిని నాయకులు పెదిరెడ్డి చిట్టిబాబు, బొంది కాశీవిశ్వనాద్, దేవవరపు రాజుబాబు, దేవవరపు రఘు తదితరులు శాలువా, పూలదండలతో ఘనంగా సన్మానించారు.

మాసాహెబ్‌పేట కాలువ చైర్మన్‌గా నారిపురెడ్డి జోగిరాజు

మాసాహెబ్‌పేట కాలువ చైర్మన్‌గా నారిపురెడ్డి జోగిరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వైస్ చైర్మన్‌గా కీర్తి సీతారాం, డైరక్టర్లుగా వెలుగుల నూకరాజు, ఏనుగు రంగబాబు, గర్లంక కృష్ణారావు, దూబాని శ్రీదేవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికైన వారిని టిడిపి నాయకులు కంకిపాటి వెంకటేశ్వరరావు తదితరులు ఘనంగా సన్మానించారు.

కనుమల చెరువు చైర్మన్‌గా గణసాల గంగేశ్వరరావు

కనుమల చెరువు చైర్మన్‌గా గణసాల గంగేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వైస్ చైర్మన్‌గా బుద్దాల వీరబాబు, డైరక్టర్లుగా సిద్దా సత్యనారాయణ, దేవవరపు వెంకట గంగ నాగ సూరి సన్యాసిరావు, కీర్తి నారాయణరావు, సిద్దా చక్రం బాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికైన వారిని పలువురు నాయకులు ఘనంగా సన్మానించారు.